# సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్

- ప్రతి ఇంటికీ ప్రగతి ఫలాలు
- అర్హులందరికీ అమలు
- తాండూరు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి



తాండూరు మండలం గౌతాపూర్‌లో బీసీబంధు, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు

తాండూరు, అక్టోబర్ 5: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని తాండూరు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు అర్హులైన లబ్ధిదారులకు దళితబంధు, బీసీబంధు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. తాండూరు పట్టణం తులసీ గార్డెన్‌లో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు వందల కోట్లు కేటాయించి సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకయ్యారన్నారు. దళితబంధు, రైతుబంధు, రైతుబీమా, బీసీ కులవృత్తుల వారికి రుణాలు ఇలా దేశం గర్వించేలా ఎన్నో గొప్ప, గొప్ప పథకాలు అమలు చేస్తున్న ఏకైక సర్కార్ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, అక్కడి ప్రజలు పడుతున్న తిప్పలు మనందరికి తెలుసన్నారు. అం దుకు తాండూరు ప్రజలందరు 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా నిలబడుతున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొమ్మిదేండ్లలో తాండూరు నియోజకవర్గానికి రూ.వేల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపట్టినట్లు గుర్తు చేశారు. తాండూరును రాష్ట్రంలో ఆదర్శంగా మార్చడానికమరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువస్తామని తెలిపారు. తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ మాట్లాడుతూ ఒకప్పుడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న తాం డూరు నియోజకవర్గం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. గడిచిన తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, హరీశ్‌రావు తాండూరుకు ప్రత్యేక నిధులు కేటాయిం చడంతో తాండూరు ప్రగతి దిశగా పరుగులు పెడుతుండడంతో ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించారు. బషీరాబాద్ ఎంపీపీ కరుణ, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యంతో పాటు మౌలిక వసతులతో తాండూరు నియోజకవర్గం కొత్తరూపును సంతరించుకుంటున్నదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు, వీధుల్లో మురుగుకాలువలు, సీసీ రోడ్లు, ఎల్ఈడీ లైట్లతో తాండూరు పట్టణంతో పాటు పల్లెలు జిగేల్ మంటున్నాయని పేర్కొన్నారు. తాండూరు జడ్పీటీసీ మంజుల, వైస్ ఎంపీపీ స్వరూప మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తాండూరు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందు తున్నదని అందుకు మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. కార్యక్ర మం లో పార్టీ నేతలు పురుషోత్తంరావు, సిద్రాల శ్రీనివాస్, అజయ్‌ప్రసాద్, శ్రీనివాస్‌చారి, దీపన ర్సింహులు, రాజప్ప, ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



వికారాబాద్, అక్టోబర్ 5: సీఐడీ నుంచి వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా బదిలీపై వచ్చిన రవీందర్‌రెడ్డి గురువారం ఎస్పీ కోటిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

## గ్రామీణ యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి



కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ మల్లేశం

పూడూరు, అక్టోబర్ 5: గ్రామీణ విద్యార్థులు, యువకులు క్రీడల్లో మంచి నైపుణ్యం సాధించాలని ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు సంబంధించిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కొడంగల్, అక్టోబర్ 5: మండలంలోని పలుగురాళ్లతండాలో ఎంపీపీ నిధులతో సీసీ రోడ్డుతో నిర్మాణంతో పాటు పాఠశాల భవన మరమ్మతులు చేపడుతున్నట్లు సర్పంచ్ దీపాబాయి తెలిపారు. గురువారం తండాలో సీసీ రోడ్డు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీపీ నిధులు రూ. 3లక్షల 50వేలు మంజూరైనట్లు తెలిపారు. దాంతో గ్రామంలో రూ. లక్ష 50 వేలతో సీసీ రోడ్డును నిర్మించుకోవడంతో పాటు రూ.2లక్షలతో పాఠశాల భవనం మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు రాజునాయక్, దత్తునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా దళితబంధు లబ్ధిదారుల వివరాల నవీకరణ



వివరాలను పొందుపరుస్తున్న సిబ్బంది

పెద్దేముల్, అక్టోబర్ 5: దళిత బంధు లబ్ధిదారుల నవీకరణ ప్రక్రియ మండలంలో శరవేగంగా కొనసాగుతున్నది. మండలానికి మొత్తం 291 దళిత బంధు యూ నిట్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మండల ఎంపీడీవో లక్ష్మప్పకు పంపగా ఆయా గ్రామాలకు జాబి తాను పంపించి ధృవపత్రాలను సేకరించి కార్యాలయ సిబ్బందికి అప్పగి స్తున్నారు. వివ రాలు సమర్పించిన పిమ్మట పంచాయతీ కార్యదర్శులు క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి మండల ఎంపీడీవో అప్పగిస్తు న్నారు. ఎంపీడీవో పరిశీలించిన లబ్ధిదారుల వివరాలను మండల పరిషత్ కార్యా లయ సిబ్బంది దళిత బంధు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు.

# పండుగలు ఆనందంగా జరుపుకోవాలి



పరిగి: చీరలు అందజేసిన మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, అక్టోబర్ 5: ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వ ఆధ్వర్యంలో పండుగలు నిర్వహిస్తున్నట్లు పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ తెలిపారు. గురువారం పరిగిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు మున్సిపల్ చైర్మన్ అశోక్ బతుకమ్మ చీరలు అందజేశారు. అనంతరం యువతకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు ఆడపడచులకు చీరలు అందజేస్తున్నదని, రంజాన్ పండుగకు ముస్లింలకు, క్రిస్మస్‌కు క్రిస్టియన్లకు దుస్తులు అందించడంతోపాటు విందు ఇస్తున్నదన్నారు. ప్రతి పండుగను పేదలు సైతం ఆనందంగా జరుపుకోవాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు వేముల కిరణ్, వారాల రవీంద్ర, నాగేశ్వర్, వెంకటేశ్, మునీర్, కో–ఆప్షన్ సభ్యుడు ముకుంద శేఖర్, బీఆర్ఎస్ నాయకులు బి.రవికుమార్, మౌలానా, మీర్ తాహెర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

**దోమ:** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సర్పంచ్ కేశవులుతో కలిసి వైస్ ఎంపీపీ మల్లేశం బతుకమ్మ చీరలను పంపిణీ చేయగా,అయినాపూర్ గ్రామంలో ఎంపీటీసీ విజయా ఆంజనేయులుతో కలిసి సర్పంచ్ గార్లపల్లి మల్లేశ్ పంపిణీ చేశారు. అలాగే మల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ దొడ్ల అంజిలయ్య బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.



దోమ: మోత్కూర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

**మర్పల్లి:** మండలానికి బతుకమ్మ చీరలు వచ్చాయని వాహనాల్లో గ్రామ పంచాయతీలకు తరలిస్తున్నట్లు ఎంపీడీవో రాజమల్లయ్య తెలిపారు. మండలానికి 18వేల 938 కేటాయించగా 15 వేల 315 చీరలు వచ్చాయన్నారు. అలాగే 27 గ్రామ పంచాయతీలకు క్రీడా కారులకు సామగ్రి కిట్స్, టీ షర్ట్స్ ప్రభుత్వం పంపించిందని వాటిని పంచా యతీలకు పంపిస్తున్నట్లు తెలిపారు



మర్పల్లి : మండల కేంద్రానికి చేరిన బతుకమ్మ చీరలు

## సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

తాండూరు రూరల్, అక్టోబర్ 5: ఉపాధ్యాయులు సమాజానికి మార్గనిర్దేశకులని తాండూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు అనితాగౌడ్ అన్నారు. గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. విద్యార్థికి తల్లిదండ్రుల తర్వాత గురువే దైవమని పేర్కొన్నారు. ఓ విద్యార్థి చెడు మార్గంలో నడవాలన్నా, మంచి మార్గంలో వెళ్లాలన్నా ఉపాధ్యాయుడి పైనే ఆధారపడి ఉంటుందన్నారు. జడ్పీటీసీ గౌడి మంజుల మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గది నుంచి ఓ మంచి పౌరునిగా తీర్చిద్దే అవకాశం ఓ ఉపాధ్యాయునికి మాత్రమే ఉందన్నారు. ఎంఈవో వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తే, వాటంతట అవే అవార్డులు, రివార్డులు వస్తాయని తెలిపారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప, హెచ్‌ఎం రాంనర్సింహారెడ్డి, పురుషోత్తంరెడ్డి, దస్తయ్య , నారాయణగౌడ్, వెంకటప్ప, కొత్త శ్రీను, వినోద్‌కుమార్, శివకుమార్, పర్శ్యానాయక్, నాగప్ప , జయపాల్‌రెడ్డి, కిష్టప్ప, వెకంట్‌రాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



సన్మానం పొందిన మండల ఉత్తమ ఉపాధ్యాయులు



పెద్దేముల్, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నారా యణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం మంబాపూర్ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ శ్రావణ్‌కుమార్ నోట్ బుక్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేం దర్, ఇబ్ర హీం, గోపాల్‌రెడ్డి, మంబాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ శ్రీనివాస్, ఏసు, సాయిలు, వెంకట్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల్గొన్నారు.